క్లుప్తంగా

నిరుపేద బ్రాహ్మణులకు బియ్యం, వస్త్రాలు పంపిణీ



వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని జీవీ మాధవరావు కార్యాలయంలో ఆరు నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం, నూతన వస్త్రాలు ఆదివారం అందజేశారు. రాష్ట్ర సచివాలయ విభాగ కమిషనర్ ఎ.రాధాకృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనను సమితి సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో చింతలచెరువు రాఘవేంద్రరావు, ఉల్లగంగి మల్లికార్జునరావు, జె.చంద్రమౌళేశ్వర శాస్త్రి, దారా రామ్మూర్తి, చింతలపూడి సుబ్బారావు, ఆదిచంద్ర, శ్రీనివాసరావు, మధుసూదనరావు, ఎం.వి.శర్మ, భువనగిరి సుబ్రమ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ



యడ్లపాడు: వృద్ధులకు సేవ చేయడం భగవంతుడిని పూజించడంతో సమానమని నేషనల్ హైవే విశ్రాంత ఉద్యోగి డాక్టర్ నారాయణరావు పేర్కొన్నారు. స్థానిక ఎర్రచెరువులోని సాధన విద్యా సంస్థ ఆవరణలో ఆదివారం వృద్ధులకు, చీరలు, పండ్లు పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు కేతా రామబ్రహ్మం, విజయనాగవర్ధిని దంపతుల కుమార్తె సాధన పుట్టిన రోజు సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 150 వృద్ధులకు వాటిని అందజేశారు. యడ్లపాడు భూషయ్య ఆసుపత్రి డాక్టర్ గరికపాటి సుబ్బారావు, చిలకలూరిపేట ఎల్ఐసీ ఏబీఎం నాగేంద్రబాబు, విశ్రాంత ఉద్యోగులు ధూళిపాళ్ల ఏసుబాబు, కన్నెగంటి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

రేపు సచివాలయం, ఆర్బీకే భవనాల ప్రారంభం

శావల్యాపురం: మండలంలోని కనమర్లపూడి, మతుకుమల్లి గ్రామ పంచాయతీల్లో గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలు, శావల్యాపురంలో ఆర్బీకే భవనాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఈ నెల 9న మంగళవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భీమని అంకారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

జనరిక్ మందుల దుకాణాలకు అనుమతులు

శావల్యాపురం: మండలంలోని శావల్యాపురం, వేల్పూరు గ్రామాల్లో జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు అనుమతులు మంజూరైనట్లు శావల్యాపురం సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య తెలిపారు. ఢిల్లీలో జరిగిన సదస్సులో అనుమతి పత్రాలు ఆదివారం అందుకున్నట్లు చెప్పారు. అలాగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిషాతో సోమవారం జరిగే సదస్సులో పాల్గొనను న్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సొసైటీ సీఈవో జాలాది నాగ ప్రసాదు, సిబ్బంది రామాంజనేయులు పాల్గొన్నారు.

ఈపూరు: మండల కేంద్రమైన ఈపూరులో జనరిక్ మందుల దుకాణం త్వరలో ప్రారంభించనున్నట్లు ఈపూరు సొసైటీ చైర్మన్ బొల్లా బుజ్జి ఆదివారం తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్న సదస్సులో ఈపూరు సహకార సంఘానికి జనరిక్ మందుల దుకాణం మంజూరుకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా కోడ్ ప్రకటించినట్లు తెలిపారు. త్వరలో ఈపూరు ప్రధాన కూడలి మార్గంలో జనరిక్ మందుల దుకాణాన్ని ప్రారంభిస్తామన్నారు. సీఈఓ పి. కోటేశ్వరరావు ఉన్నారు.

పొగాకు సాగులో అధిక దిగుబడిపై అవగాహన



వినుకొండ(నూజెండ్ల) : పొగాకు సాగులో అధిక దిగుబడితో పాటు లాభాలు సాధించే విధంగా సీటీఆర్ఐ సంస్థ, జీపీఐ సంస్థ సంయుక్తంగా శాస్త్రవేత్తలతో రైతులకు సలహాలు, సూచనలు అందిస్తున్నట్లు సీటీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ శేషుమాధవ్ పేర్కొన్నారు. వినుకొండ రూరల్ బ్రాహ్మణపల్లిలో పొగాకు పంటను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం మార్కెట్‌లో పొగాకు అవసరం మరింతగా పెరిగిందని, దానికి అనుగుణంగా రైతులను పొగాకు పంట సాగులో సస్యరక్షణ చర్యలు తెలియజేస్తున్నామన్నారు. అధికదిగుబడులు, అధిక లాభాలు వచ్చేలా సీటీఆర్ఐ సంస్థ జీపీఐ సంస్థతో కలిసి సంయుక్తంగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ సి.చంద్రశేఖరరావవు, జీపీఐ మేనేజర్ జి.రమేష్‌రాజు, వినుకొండ ఏరియా బ్రాంచి మేనేజర్ సీహెచ్ వీరారెడ్డి, మేనేజర్ గోవిందు వినయ్ పాల్గొన్నారు.

విశ్వసనీయతకు నిదర్శనం పింఛను పెంపు



పనసతోటలో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



సుబ్బారావుకు పింఛను అందజేస్తున్న మల్లెల రాజేష్‌నాయుడు

- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- మాటకు కట్టుబడి హామీల అమలు: సమన్వయకర్త రాజేష్ నాయుడు

నరసరావుపేట: తన పాదయాత్రలో చేసిన వాగ్దానం మేరకు పింఛను నగదు రూ.3వేలకు పెంచి విశ్వసనీయతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చాటుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 4వ వార్డు పనసతోటలో పలువురికి నూతన పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్ జగన్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అండగా నిలబడి.. మళ్లీ సీఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన, మాదిగ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాలపర్తి వెంకటేశ్వర్లు, కందుల ఎజ్రా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఖాదర్‌బాష, మాజీ కౌన్సిలర్ షేక్ మంజూరు, వార్డు ఇన్‌చార్జిలు షేక్ జాని, లడ్డూ బాష, షేక్ మహబూబు బాష, మౌలాలి, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్

యడ్లపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ప్రకారం హామీలన్నీ నెరవేర్చారని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పేర్కొన్నారు. మండలస్థాయిలో నూతన, పెంచిన పింఛన్లను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆదివారం ఆయన పంపిణీ చేశారు. సభలో రాజేష్ నాయుడు మాట్లాడుతూ వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల మోములో చిరునవ్వులు చూడాలన్న ఆకాంక్షతో పెన్షన్ కానుక పెంపుదల చేశారన్నారు. రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలను పెంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. జగనన్న నాయకత్వంలో నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 37,980 మంది పెన్షన్‌దారులు ఉండగా, యడ్లపాడు మండలంలో 8,282 మంది సామాజిక పింఛన్లు పొందుతున్నారని రాజేష్ నాయుడు తెలిపారు. ముఖ్యంగా లింగారావు పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల ప్రచార కార్యదర్శి తోకల సుబ్బారావుకు పెంచిన పింఛను నగదును ఆయన స్వయంగా అందజేశారు. ఈ నెలలో కొత్తగా 287 పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. ఎంపీడీవో వై.హనుమారెడ్డి, ఎంపీపీ పిడతల ఝాన్సీ, జెడ్పీటీసీ ఎం.వాసు, సర్పంచ్ కె.హేమ, ఎంపీటీసీలు కె.అరుణ్‌కుమార్, షేక్ సుభాని, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ బి.శివరామకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గంటా శంకర్, నాయకులు పాల్గొన్నారు.

65శాతం పింఛన్ల పంపిణీ

బొల్లాపల్లి : మండలంలో 65 శాతం పింఛన్‌ల పంపిణీ జరిగిందని ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జిలానీ బాషా ఆదివారం తెలిపారు. 17 సచివాలయాల పరిధిలో 8,905 మంది పింఛనుదారులకు రూ.2.66కోట్లు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 202 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వాసుపత్రికి వెళ్లి..

నరసరావుపేట: క్రిస్టియన్‌పాలేనికి చెందిన శీలం అమ్మాజీ అనారోగ్యానికి గురై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వలంటీరు బుట్టి అహల్య అక్కడకు వెళ్లి అమ్మాజీకి పింఛన్ అందజేశారు. ఆమెను మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రాతో పాటు స్థానికులు అభినందించారు.



పింఛను అందజేస్తున్న బొల్లాపల్లి వైస్ ఎంపీపీ బి.మరియమ్మ



ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న అమ్మాజీకి పింఛను ఇస్తున్న వలంటీరు అహల్య

బీసీలు సీఎం జగన్‌కు అండగా ఉండాలి

బొందిలి సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, బొందిలి సంఘీయులు

నరసరావుపేట: రాష్ట్రంలోని బీసీలందరికీ చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బొందిలి సేవా సంఘం అధ్యక్ష, పాలకవర్గం సభ్యులు ఆధ్వర్యంలో సంఘం 2024 సంవత్సర క్యాలెండర్‌ను పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. బొందిలి కులానికి సీఎం వైఎస్ జగన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఒక గుర్తింపు తీసికొచ్చారని ఎమ్మెల్యే గోపిరెడ్డి పేర్కొన్నారు. బొందిలి సంఘీయులందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ బొందిలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొందిలి శ్రీనివాస్ సింగ్, పట్టణ ఉపాధ్యక్షుడు బొందిలి రఘురామసింగ్, బొందిలి సీతారామసింగ్, ప్రధాన కార్యదర్శి బొందిలి కృష్ణ సింగ్, క్షత్రి శివ సింగ్, బాలా ప్రసాద్ సింగ్, క్షత్రి లక్ష్మణ్ సింగ్, బొందిలి బాలాబాయి పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ప్రతిభ పరీక్ష



మొమెంటోలు, ప్రశంస పత్రాలతో విద్యార్థులు

శావల్యాపురం: పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగినేని రాఘవ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షను సుచరిత ఏడ్యుకేషనల్ సొసైటీ, గంగినేని ఫౌండేషన్ ప్రతినిధులు సంయుక్తంగా నిర్వహించారు. గంగినేని రాఘవ మాట్లాడుతూ ఇలాంటి ప్రతిభ పరీక్షల్లో పాల్గొంటే విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో భయాందోళనలు చెందకుండా ఉంటారని పేర్కొన్నారు. వేల్పూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మర్రి యశోదర్, పొత్తూరి భువనసాయి సుభాష్, మానం హేమంత్ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. కన్సోలేషన్ బహుమతులను శావల్యాపురం హైస్కూలు విద్యార్థి డి.వీరచందు, పోట్లూరు పాఠశాల విద్యార్థి జి.రాధేశ్వర్ పొందారు. ప్రశంసా పత్రాలు అందజేశారు. సుచరిత ఏడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ కేవీఆర్ మోహన్‌చందు, అజిత్‌చందు, ఉపాధ్యాయులు గురుబాబు, శ్రీనివాసరాజు, వసంతరావు, శ్రీనివాసరావు, రాగుల రాధాకృష్ణమూర్తి, లోమడ చెన్నబాబు, శ్రీనివాససింగ్ పాల్గొన్నారు. మండలంలోని ఐదు జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 173 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

గ్రామాల్లో పోలీసుల నిఘా



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సుధాకర్

శావల్యాపురం: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పోలీసు నిఘా పెంచినట్లు వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందుస్తు చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా వినుకొండ రూరల్ సర్కిల్ పోలీసు స్టేషన్లు శావల్యాపురం, ఈపూరు, బొల్లాపల్లి, నూజెండ్ల పరిధిలో చెక్ పోస్టులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శావల్యాపురం, ఈపూరు, బొల్లాపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ఇప్పటి వరకు పక్కా సమాచారంతో బెల్ట్ షాపులపై స్థానిక పోలీసులు దాడులు చేసి, 150 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసులు నమోదు చేశారన్నారు. 161 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి, రౌడీషీట్ ఉన్నవారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సీఐ వెల్లడించారు. శావల్యాపురం మండలంలో వేల్పూరు, గుంటుపాలెం, పిచికలపాలెం, చినకంచర్ల గ్రామాల్లో అర్ధరాత్రి బైకు చోరీల నివారణకు టీమ్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎస్సై తుళ్ళూరి తిరుపతిరావు, రైటరు శ్రీనివాసరావు ఉన్నారు.

కుట్టు మిషీన్లు పంపిణీ



కుట్టు మిషీన్లు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

చిలకలూరిపేట: సామాజిక సేవతో ఎంతో సంతృప్తి లభిస్తుందని ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అన్నారు. ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ 17వ వార్షికోత్సవం పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థ సభ్యులే తమ సొంత నిధులు వెచ్చించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద మహిళలకు రూ.3లక్షలతో 15 కుట్టు మిషీన్లు, నలుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, 18 మంది పేద విద్యార్థులకు రూ. 1.10 లక్షల స్కాలర్ షిప్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కరణం విజయలక్ష్మి, ఎండీ కరిమా, కోలా విజయలక్ష్మి, డాక్టర్ ప్రఫుల్లాదేవి, జాస్తి ప్రమీలా, సీహెచ్ నిర్మల పాల్గొన్నారు.

బాల్య స్నేహ పరిమళం



గురువును ఘనంగా సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

యడ్లపాడు: యడ్లపాడులోని లూథరన్ ఉన్నత పాఠశాలలో దశాబ్ద కాలం క్రితం పదో తరగతి చదివిన స్నేహితులు ఒక్కటయ్యారు. 2013–14 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ బత్తుల దుర్గారావు, మారెళ్ల జగదీష్, గుంటకల ప్రసాద్, ఇస్కేపల్లి గాయత్రి, మహేంద్ర వర్మ నేతృత్వంలో.. ఆత్మీయతతో కూడిన పలకరింపులతో గత మధురస్మృతులను నెమరువేసుకున్నారు. తాము చదివిన పాఠశాలలో ఆడుతూ పాడుతూ రోజంతా ఆనందంగా గడిపారు. అప్పటి తమ గురువులు బి.సునీత, ఎన్‌బీ చంద్రకళ, షేక్ షావలి, షేక్ జానీ బాష, పుల్లగూర సుధీర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు షేక్ షావలి మాట్లాడుతూ జన్మభూమికి, విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభ్యున్నతికి పూర్వ విద్యార్థులు తోడ్పాటు అందించి, ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. అనంతరం వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, గురువుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

- చిన్నారి సహా ముగ్గురికి గాయాలు
- సహాయ చర్యలు చేపట్టిన రాజేష్ నాయుడు



సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు

నాదెండ్ల: చిలకలూరిపేట – నరసరావుపేట రహదారిపై అమీన్ సాహెబ్‌పాలెం ఫ్లైఓవర్ వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో తల్లి, కుమారుడు, మనువడికి గాయాలైన ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. కనపర్రు గ్రామానికి చెందిన నలబోతుల పోలు తన ద్విచక్ర వాహనంపై తల్లి కోటేశ్వరమ్మ, ఆరేళ్ల కుమారుడు గౌతమ్‌ను ఎక్కించుకుని చిలకలూరిపేట వెళ్తున్నాడు. అమీన్ సాహెబ్‌పాలెం ఫ్లైఓవర్ వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కారు వారిని ఢీకొంది. ఈ ఘటనలో పోలుకు కాలు, అతని కుమారుడు గౌతమ్‌కు రెండు కాళ్లు, తల్లి కోటేశ్వరమ్మకు చేయి విరిగింది. అదే సమయంలో నరసరావుపేట వెళ్తున్న చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు క్షతగాత్రులను నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఒత్తిడికి యోగా దివ్య ఔషధం



పట్టణంలోని ఏఎంసీ ఆవరణలో యోగాసనాలు వేస్తున్న యోగా గురువు ముత్తినేని శ్రీనివాసరావు

సత్తెనపల్లి: మానసిక, శారీరక ఒత్తిడికి యోగానే దివ్య ఔషధం అని యోగా గురువు, ఉపాధ్యాయుడు ముత్తినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఉచిత యోగ శిక్షణ కేంద్రం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషి జీవితం యాంత్రిక మయమైందని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో జీవనం ఉరుకులు పరుగుల మధ్య సాగుతుందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ వృత్తి, వ్యక్తిగత ఒత్తిళ్లు అధికమయ్యాయని చెప్పారు. కాలుష్యం వల్ల అనేక రుగ్మతులతో బాధపడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటన్నింటికీ కాస్త ఉపశమనం పొందాలంటే యోగానే సరైన సాధన అన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఈ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను ప్రజలకు చేరువ చేయనున్నాయన్నారు. యోగ ఆరోగ్యానికి దివ్య ఔషధంగా ఉంటుందని, ఒత్తిడి దూరం అవుతుందన్నారు. ఎలాంటి సమస్యకైనా చక్కటి పరిష్కారం చూపించే యోగాను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. యోగాతో ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్‌పీ ప్రసాదరాజు, మాతంగి సాంబశివరావు, కేబీఆర్‌జే ప్రసాద్, బెల్లంకొండ రమేష్, గౌస్, ఆవుల సురేష్, గరీబుల్, హనుమాన్ నాయక్, రాహుల్ గౌతమ్, భావనారుషి, ధారా జాషువా పాల్గొన్నారు.

రూరల్ సీఐ అశోక్ కుమార్ బదిలీ

చిలకలూరిపేటటౌన్: ఎన్నికల విధుల్లో భాగంగా చిలకలూరిపేట రూరల్ సీఐ బి.అశోక్‌కుమార్ బదిలీ అయ్యారు. ఆయన నెల్లూరు వన్ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించనున్నారు. గతేడాది నవంబర్ 3న విధుల్లో చేరిన అశోక్‌కుమార్ స్వల్ప కాలంలోనే బదిలీ అయ్యారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి



చాగంటి శ్రీనివాసరావు (ఫైల్)

చిలకలూరిపేటటౌన్: పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందారు. ఉపాధ్యాయుల వివరాల మేరకు.. చాగంటి శ్రీనివాసరావు (53) మానుకొండవారి పాలెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, శావల్యాపురం మండలం వేల్పూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. శనివారం స్కూలు నుంచి రాగానే తోటి మిత్రులతో మాట్లాడి ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే కుప్పకూలాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు. స్వగ్రామం బాపట్ల జిల్లా కారంచేడు గ్రామానికి మృతదేహాన్ని తరలించారు. భార్య లక్ష్మీతులసి ఉపాధ్యాయురాలే. మృతుడు శ్రీనివాసరావుకు 2019లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఇటీవల నరసరావుపేటలో జరిగిన బాలోత్సవ్ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



వినుకొండ(నూజెండ్ల): పట్టణంలో కొండపైన నిర్మాణమవుతున్న రామలింగేశ్వరస్వామి నూతన దేవాలయానికి ప్రముఖ వ్యాపారవేత్తలు మాదాల శివకోటేశ్వరరావు రూ.2,01,116లు, కోటా రమేష్, కట్టమూరి శ్రీనివాసరావు రూ.2,01,116ల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి, సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేసవికి గొంతెండదు..!

- జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.23కోట్లతో తాగునీటి సరఫరా
- టెండరు దశ పూర్తి, పండగ తర్వాత పనులు ప్రారంభం



జలజీవన్ మిషన్ పథకం పనులు పరిశీలిస్తున్న అధికారులు

శావల్యాపురం: జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు శుద్ధి చేసిన తాగు నీటిని కొళాయిలు ద్వారా ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఇందులో భాగంగా వినుకొండ నియోజకవర్గంలో నాలుగు మండలాలకు రూ. 23 కోట్ల నిధులు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఫణిదపు శంకరబాబు తెలిపారు. ఎంపికైనా గ్రామాల్లో పనులకు సంబంధించి, టెండరు దశ కూడా పూర్తి అయ్యిందని ఆయన చెప్పారు. ఈపూరు మండలంలో ఆరు గ్రామాలకు గాను రూ. 2.58కోట్లు, నూజెండ్ల మండలంలో 11 గ్రామాలకు రూ. 5.04కోట్లు, శావల్యాపురం మండలంలో ఆరు గ్రామాలకు రూ. 5.26 కోట్లు, వినుకొండ రూరల్ మండలంలో 22 గ్రామాలకు రూ.10.62కోట్ల నిధులు మంజూరు అయినట్లు డీఈ వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో ఎంపికైన గ్రామాల్లో సంక్రాంతి పండుగ అనంతరం పనులు ప్రారంభిస్తామన్నారు. నిధులు ఆధారంగా అవసరమైన చోటు ఒవర్ హెడ్ ట్యాంకులతో పైపులైను నిర్మాణ పనులతో ఇంటింటి నీటి కొళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగు నుంచి ఆరు నెలల లోపుల పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.

నేడు పెదకూరపాడు తిరునాళ్ల

విద్యుత్ దీపాలతో విరసిల్లుతున్న ముగ్గురు రాజుల దేవాలయం



విద్యుత్ కాంతులతో విరసిల్లుతున్న పెదకూరపాడు ముగ్గురు రాజుల దేవాలయం

పెదకూరపాడు: నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు ముగ్గురు రాజుల తిరునాళ్లకు సర్వం సిద్ధమైంది. తిరునాళ్ల సందర్భంగా ముగ్గురు రాజుల దేవాలయం విద్యుత్ దీపాలతో వెలుగిపోతోంది. అమరావతి– సత్తెనపల్లి రహదారి పై సందడి వాతావరణం నెలకొంది. గత 26 సంవత్సరాలుగా అత్యంత వైభవంగా మహోత్సవం నిర్వహిస్తున్నారు. చుట్టు పక్కల గ్రామాలతో పాటు జిల్లాలో పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలయేసును సందర్శించి మొక్కులు తీర్చుకుంటారు. ఈ సందర్భంగా మోన్‌సిగ్నోర్ విచారణ గురువులు పాదర్ రెవరెండ్ పుట్టి సుందరరాజు మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా దివ్యపూజ బలిని చిలకలూరిపేట విచారణ గురువులు గురుశ్రీ పెట్ల మరియ దాసు, నంబూరు విచారణ గురువులు, పాస్టల్ సెంటర్ డైరెక్టర్ గురు శ్రీ పూదోట చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కొవ్వత్తుల, కానుకల సమర్పణ, రాత్రి 9 గంటలకు బాణసంచాలతో గ్రామ వీధుల్లో తేరు ప్రదక్షించబడుతుందన్నారు. రంగుల రాట్నం, దుకాణాలు పెట్టుకునేందుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించినట్లు తెలిపారు. సీఐ వీరస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్త్ నిర్వహించనున్నట్లు సుందరరాజు పేర్కొన్నారు.

మృతులకు ఎమ్మెల్యే గోపిరెడ్డి నివాళి

నరసరావుపేట: స్థానిక క్రిస్టియన్‌పాలెంలో గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురైన రేపూడి రాజు, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. ఆదివారం ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న మృతదేహాలను సందర్శించి, పూలమాలలు వేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

వన్‌టౌన్ సీఐ బదిలీ

నూతన సీఐగా కృష్ణారెడ్డి నియామకం

నరసరావుపేట టౌన్: వన్‌టౌన్ సీఐ ఎ.అశోక్ కుమార్‌ను బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సి. కృష్ణారెడ్డిని నియమిస్తూ రేంజ్ ఐజీ పాలరాజ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అశోక్ కుమార్ రెండేళ్లకు పైగా ఇక్కడ విధులు నిర్వహించారు. సాధారణ బదిలీలలో భాగంగా ఆయనను పల్నాడు జిల్లా డీసీఆర్‌బీకు బదిలీ చేశారు. తిరుపతి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డిని ఇక్కడికి బదిలీ చేశారు.